క్లుప్తంగా

నేడు మంత్రుల రాక

చందంపేట : చందంపేట మండలంలోని ఎస్ఎల్బీసీ సొరంగం పనులు పరిశీలించేందుకు శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమకుమార్‌రెడ్డి, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎంపీ రఘువీర్‌రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణలు రానున్నన్నారు. ఈ నేపథ్యంలో గురువారం మంత్రుల రాక సంబంధించి ఏర్పాట్లను దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ పర్యవేక్షించారు. హెలీప్యాడ్, సమీక్ష వేదికలను పరిశీలించి ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, ముక్కమల వెంకటయ్యగౌడ్, వడ్త్య దేవేందర్ నాయక్, సిరాజ్‌ఖాన్,మండల పార్టీ అధ్యక్షుడు బద్యానాయక్, మల్లారెడ్డి, రాంసింగ్, హరికృష్ణ, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న హార్టికల్చర్ అధికారి మెహ్రీన్

మిర్యాలగూడ : ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు కలిగే ప్రయోజనాల గురించి హార్టికల్చర్ అధికారిని మెహ్రీన్ గురువారం అవగాహన కల్పించారు. గురువారం మండలంలోని రుద్రారంలోని సబ్బిడ సేనారెడ్డికి చెందిన నాలుగు ఎకరాల ఆయిల్ పామ్‌ను ఆమె పరిశీలించారు. ఆయిల్ పామ్ తోటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను, డ్రిప్ ద్వారా నీటిలో కరిగే ఎరువులను ఫెర్టిగేషన్ ద్వారా మొక్కలకు నేరుగా అందించే విధానాన్ని వివరించారు. ఆయిల్ పామ్ రైతులకు ప్రభుత్వం రాయితీలు అందిస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కృష్ణమూర్తి, గోవింద్, రమేష్, రైతులు పాల్గొన్నారు.

మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న హెచ్‌ఎం ధర్మానాయక్

మిర్యాలగూడ : స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ క్రీడా పోటీలను పట్టణంలోని ప్రభుత్వం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఆపాఠశాల హెచ్‌ఎం ధర్మానాయ్ గురువారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో క్రీడా పోటీల్లో పాల్గొనాలని, గెలుపు ఓటములు ఒకే విధంగా స్వీకరించాల న్నారు. క్రీడల వల్ల విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్, మట్టారెడ్డి, పంగా వెంకటేశ్వర్లు, కొర్ర కృష్ణకాంత్‌నాయక్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌చారి, వరప్రసాద్, శ్యాంసుందర్‌రెడ్డి, శ్యామ్, వెంకటరత్నం, సైదులు, శోభారాణి, వెంకటయ్య, వినోద, అరుణ, ఇందిరా, వినోద, సావిత్రి, శోభన, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థిక సాయం అందజేస్తున్న సభ్యులు

డిండి : మండల కేంద్రానికి చెందిన అవుట లక్ష్మమ్మ బుధవారం అనారోగ్యంతో మృతిచెందింది. పట్టణానికి చెందిన డిండి యువత చేయూత ఆధ్వర్యంలో గురువారం మృతురాలి కుటుంబ సభ్యులకు రూ.10వేలు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌గౌడ్, ఏటి.కృష్ణ, పున్న దినేష్, బాలయ్య, మల్లేష్, వెంకటయ్య పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని వినతి

మిర్యాలగూడ : పెండింగ్‌లో స్కాలర్‌షిప్‌లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏఐఎంఐఎం జిల్లా కార్యదర్శి సయ్యద్‌ఫారుక్ అన్నారు. గురువారం సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్‌కు ఆయన వినతిపత్రం అందజేసి మాట్లాడారు. నాలుగైదేళ్లుగా స్కాలర్‌షిప్‌లు అందింకపోవడంతో కళాశాలలను మూసివేసే పరిస్థితికి దాపురించిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని స్పందించి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వజ్రగిరి అంజయ్య, తాళ్లపల్లి సురేష్, కెతావత్ కృష్ణనాయక్, నీలకంఠం పాల్గొన్నారు.

చేతిపంపులకు మరమ్మతులు చేపట్టాలి

వేములపల్లి : మండలంలో చెడిపోయిన చేతిపంపులకు అధికారులు మరమ్మతులు చేయించి ప్రజల తాగునీటి అవసరాలను తీర్చాలని మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని అన్నారు. గురువారం మండల కేంద్రంలో పనిచేయని చేతిపంపులను ఆమె పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు ఉన్నారు.

అందరి సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం



దేవరకొండ : డ్రైయినేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే



చింతపల్లి : లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ : అన్ని వర్గాల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలోని 15,11,7వ వార్డుల్లో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడుతూ దేవరకొండ మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మున్సిపాల్టీలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ విస్తరణ పనులతో పాటు అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులు నాణ్యతతో పూర్తిచేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, వైస్‌చైర్మన్ రహత్ అలీ, కమిషనర్ భాస్కర్‌రెడ్డి, సిరాజ్‌ఖాన్, వెంకటేశ్‌గౌడ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, నాయకులు ఉన్నారు.

గత ప్రభుత్వానది కపట ప్రేమ

దక్షిణ తెలంగాణపై గత ప్రభుత్వం కపట ప్రేమ కనబర్చిందని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. గురువారం దేవరకొండలోని ఆయన క్యాంపు కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయనా మాట్లాడారు. గడచిన పదేళ్లల్లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాంత ప్రాజెక్టులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ప్రజల మద్దతుతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నల్లగొండ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులపై దృష్టి సారించిందన్నారు. రాబోయే ముదున్నారెళ్లలో జిల్లాలోని ప్రాజెక్టులను ప్రభుత్వం పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజలకు తాగు, సాగు నీరు అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నం నక్కలగండి టన్నెల్ పనులను త్వరలో పూర్తి చేసి ప్రజలను కరువు నుంచి శాశ్వతంగా విముక్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సమావేశంలో నర్సింహ, సిరాజఖాన్, వెంకటేష్, హరికృష్ణ, పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

చింతపల్లి : మండలానికి చెందిన 12లబ్ధిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కులను దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ గురువారం అందజేవారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి పేదలకు వరంలాంటిదన్నారు. ఈ కార్యక్రమం లో చింతపల్లి మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం,మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్, భాస్కర్, శ్రీను, నర్సింహ, గ్రామ శాఖ అధ్యక్షులు రాజు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలల పనితీరు అధ్వానం

• ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్



మాట్లాడుతున్న ఆనంద్ గౌడ్

హాలియా : రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకుల పాఠశాలల పనితీరు అధ్వానంగా తయారైందని, మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గంధమల్ల ఆనంద్‌గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో హాలియా పట్టణంలో నిర్వహిస్తున్న తుమ్మడం మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలికల గురుకుల పాఠశాలను ఆయన సందరించి మధ్యాహ్న భోజనాన్ని, వంట గదిలోని కూరగాయలను ఆయన పరిశీలించారు. అనంతరం విద్యార్థినులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హాలియాలో నిర్వహిస్తున్న బీసీ బాలికల గురుకుల పాఠశాల్లో రెండు నెలలుగా పురుగులు పట్టిన బియ్యాన్ని వండుతున్నారన్నారు. 40రోజులుగా ఇంగ్లీష్ సబ్జెక్టు టీచర్ సెలవులో ఉండడంతో పాటు గణితం, ఫిజిక్స్ సబ్జెక్టు టీచర్ల కొరత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిలా అధ్యక్షుడు శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంజయ్ గనాతే, రాష్ట్ర కోశాధికారి ఆకారపు రమేష్, రాష్ట్ర అధికార ప్రతినిధి రాజునేత, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెండె అనిల్‌కుమార్ యాదవ్, మధన్ మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడుకొండ హరి, కనకయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు చండేశ్వర్, కార్యదర్శి నాగరాజు, ఓబీసీ మోర్చ అసెంబ్లీ కన్వీనర్ ముద్ద నవీన్, గోగు వెంకన్న, మర్రి వెంకటయ్య, లింగయ్య, శంకర్, ప్రవీణ్, లాలయ్య గౌడ్, వెంకటాచారి తదితరులు ఉన్నారు.

జీవిత బీమాను సద్వినియోగం చేసుకోవాలి



బాధితురాలికి బీమా చెక్కు అందజేస్తున్న ఏఎస్‌పీ రాజా నరసింహగౌడ్

హాలియా : గ్రామీణ ప్రాంతాల్లో తపాలా శాఖ తీసుకొచ్చిన జీవిత బీమాను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసు (ఏఎస్‌పీ) రాజా నరసింహగౌడ్ అన్నారు. ఇటీవల మండలంలోని నాయుడుపాలెం గ్రామానికి చెందిన మూడాత్ జగన్ నాయక్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడు జగన్ నాయక్ 11 నెలల క్రితం హజారిగూడెం గ్రామ తపాలాశాఖలో జీవిత బీమా చేయడంతో బీమా పథకం ద్వారా వచ్చిన రూ.8.30లక్షల చెక్కును గురువారం ఆయన మృతుడి భార్య మూడావత్ పార్వతికి అందజేసి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో పోస్టల్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. కుటుంబాల్లో ఎవరైన అకాల మృతి చెందితే జీవిత బీమా ఆ కుటుంబానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో మేనేజర్ నరసింహరెడ్డి, హజారిగూడెం, రామడుగు బీపీఎంలు శ్రీనివాస్‌రెడ్డి, మంచికంటి శ్రీనివాస్, ఏబీపీఎం సయ్యద్ నుస్రత్ రఫీ, నాయకులు షేక్ జలీల్‌పాషా, వీర్రాజు, జానపాటి బుగ్గయ్య, సత్యనారాయణ, బాల సైదులు, రమేష్ తదితరులు ఉన్నారు.

నిబంధనల ప్రకారం ఓటరు జాబితా



త్రిపురారం : రాజకీయ పార్టీల నాయకులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ విజయ కుమారి


త్రిపురారం : గ్రామ పంచాయతీల్లో ప్రదర్శించిన ఓటరు జాబితాపై ప్రజల నుంచి అభ్యంతరాల ఉంటే నిబందనల ప్రకారం ఓటర్ లిస్టులను తయారు చేస్తామని త్రిపురారం ఎంపీడీఓ విజయ కుమారి, నిడమనూరు ఎంపీడీఓ వెంకటయ్య అన్నారు. గురువారం త్రిపురారం, నిడమనూరు మండలాల్లోని ఎంపీడీఓ కార్యాలయాల్లో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఓటరు ముసాయిదా జాబితాపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముడిమళ్ల బుచ్చిరెడ్డి, బిట్టు రవి కుమార్, అనుముల శ్రీనివాస్ రెడ్డి, కామర్ల జానయ్య, పానుగోటి హరీష్, దైద శ్రీను, అనుముల వెంకట్ రెడ్డి, గట్టు యాదగిరి, బలరాం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : ముసాయిదా ఓటరు జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 21వ తేదీ వరకు తెలపాలని ఎంపీడీఓ కరుణాకర్‌రావు కోరారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో అఖిల పక్ష పార్టీలతో ఈ నెల 13న అన్ని పంచాయతీల్లో, ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ముసాయిదా ఓటరు జాబితాపై అఖిల పక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మోహసిన్ బిన్ అహ్మద్, ఏపీఎం శేషయ్య, సయ్యద్ అమీర్ అలీ, కార్యాలయ దుర్గయ్య, ఉమ మహేశ్వర్, రవికుమార్, ఉన్నారు.

ఓటరు జాబితాపై సమావేశం

చింతపల్లి : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో పంచాయతీ వార్డుల వారీగా ఓటరు జాబితపై మండల స్థాయిలో గుర్తించిన రాజకీయ పార్టీ నాయకులతో ఎంపీడీఓ సుజాత సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో వార్డుల వారీగా వాటర్ జాబితాను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



మిర్యాలగూడ : ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న టీచర్లు



గుర్రంపోడు : హెచ్‌ఎం యాదయ్యను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

మిర్యాలగూడ : పట్టణంలోని బంగారుగడ్డ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నియోజకవర్గ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని విద్యార్థులు శాలువా మెమెంటోతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీర నారాయణ, ఫెరోజ్, రాంసింగ్, వీరరాఘవులు, రజిని, జనార్దన్, లక్ష్మా, శ్రీనివాస్, సైదిరెడ్డి, సుకుమారి, వెంకటయ్య, ఝాన్సీ పాల్గొన్నారు.

గుర్రంపోడు : నియోజకవర్గ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పిట్టలగూడెం జెడ్పీహెచ్‌ఎస్ హెచ్ ఎం ఎస్. యాదయ్యను పాఠశాల ఉపాధ్యాయబృందం బుధవారం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా పీఆర్‌టీయూ రాష్ట్ర నాయకులు అద్దంకి సునీల్‌కుమార్ మాట్లాడుతూ యాదయ్యకు అవార్డు దక్కడం పాఠశాలకు గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మంజుల, యాదగిరి రెడ్డి, సైదయ్య, శ్రీనివాసులు, దస్తగిరి,అశోక్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రేఖ, కమలమ్మ, సీఆర్పీ వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

త్వరలోనే భూ సర్వే

అడవిదేవులపల్లి : మండలంలో ధరణి సమస్యలకు సంబంధించిన భూ సర్వే త్వరలోనే చేపట్టనున్నట్లు తహసీల్దార్ సురేశ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్వే జరిగిన తరువాతనే కొత్త దరఖాస్తులను ఆన్‌లైన్ చేయాలని, డిప్యూటీ తహసీల్దార్ సంతకం లేని పహాణీలను ఆన్‌లైన్‌లో నమోదు చేయవద్దని, మధ్యవర్తులు గానీ, కార్యాలయ సిబ్బందిని గానప్రలోభాలకు గురి చేయొద్దని సూచించారు.

ఫ్లైఓవర్, సర్వీస్ రోడ్లు నిర్మించాలని వినతి



మంత్రి కోమటిరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న జీడయ్యయాదవ్, తదితరులు

మిర్యాలగూడ : దామరచర్లలో ఫ్లైఓవర్, సర్వీస్ రోడ్లు నిర్మించాలని కోరుతూ గురువారం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మించడం, తెలుగు రాష్ట్రాలకు వారధి కావడంతో వేలాది వాహనాలు వెళ్తుండడంతో ట్రాఫిక్ భారీగా ఉంటుందని, దీంతో ప్రజలు రోడ్డు ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్నారని తెలిపారు. వెంటనే ప్రభుత్వం స్పందించి మండల కేంద్రంలో ఫ్లైఓవర్లు, సర్వీస్ రోడ్లు నిర్మించి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలగాని వెంకటేశ్‌గౌడ్, ధీరావత్ మోహన్‌నాయక్, ఠాగూర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మత్తుతో జీవితాన్ని చిత్తు చేసుకోవద్దు

పెద్దవూర: గంజాయి, మత్తు పదార్థాలను స్వీకరించి జీవితాలను చిత్తు చేసుకోవద్దని ఎస్ఐ శ్రీనునాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఆపరేషన్ పరివర్తన్‌లో కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో విద్యార్థినులతో ఫ్లకార్డులు ప్రదర్శనతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్ఐ మత్తు పదార్థాలను తీసుకోవడం కలిగే అనర్థాలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ కవిత, పుష్పలత, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థినులు

టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన



హాలియా : నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న గురుకుల టీచర్స్

హాలియా : గురుకుల ఉపాధ్యాయులకు 010 పద్దు కింద జీతాలు ఇవ్వాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి రమాదేవి డిమాండ్ చేశారు. గురుకుల జేఏసీ, టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలికల గురుకుల పాఠశాలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న గురుకుల పాఠశాలల సమస్యలను పరిష్కరించాలని, అశాస్త్రీయమైన సమయపాలన, విద్యార్థులకు మానసిక ఒత్తిడిని కలిగించే టైం టేబుల్‌ను సవరించాలని, పాఠశాల్లో మౌలిక వసతులు కల్పించాలని, మెస్ చార్జీలు పెంచాలని, గురుకుల ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ సీనియర్ నాయకులు చెన్ను వెంకట్ రెడ్డి, సునిత, కృష్ణవేణి, లూసిమేరి, సయ్యద్ మియా, షాబుద్దీన్, ప్రశాంత్‌కుమార్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : తెలంగాణ గురుకుల విద్యార్థులు, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జిలు ధరించి గురువారం కొండమల్లేపల్లిలోని ఎస్సీ గురుకుల పాఠశాల ఎదుట భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంఘం సోషల్ మీడియా కన్వీనర్ బక్కా శ్రీనివాసచారి మాట్లాడుతూ గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్ చార్జీలు పెంచాలని, అశాస్త్రీయంగా ఉన్న టైం టేబుల్ విద్యార్థులు, ఉపాధ్యాయులపై ఒత్తిడి పెంచుతోందని, మహిళ ఉపాధ్యాయులు రోజు రాత్రి 9గంటల వరకు పనిచేయించడం సరికాదాన్నారు. 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల నాయకులు చిన్న ముత్యాలు, నాగార్జున, ప్రిన్సిపాల్ శౌరీలు, వైస్ ప్రిన్సిపాల్ సరిత, దివ్య, ఉపాధ్యాయులు కవిత, లలిత, హైమావతి, నవనీతమ్మ, శిరీష పాల్గొన్నారు.

చివరి భూములకు నీరందించాలని ఆందోళన



కాల్వలో దిగి నిరసన తెలుపుతున్న రైతులు

వేములపల్లి(మాడుగులపల్లి) : డీ40 కాల్వ ద్వారా చివరి భూములకు నీరందించేందుకుగాను మండలంలోని అన్ని చెరువులను నింపాలని పలువురు రైతులు గురువారం మాడుగులపల్లి మండలంలోని డీ40 కాల్వలో దిగి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ డీ40 కాల్వ ద్వారా తక్కువ మోతాదులో నీటిని వదులుతుండడంతో మండలంలోని సీత్యాతండా, పుచ్చకాయలగూడెం, బొమ్మకల్ గ్రామాల్లోని చివరి భూములకు నీరందడం లేదని దీంతో తాము వేసుకున్న పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన అధికారులు స్పందించి వెంటనే డీ 40 కాల్వకు నీటి పరిమాణం పెంచి చెరువులను నింపి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మారుతి వెంకట్‌రెడ్డి, మధు, గణపతి శ్రీను, శ్రీనివాస్‌రెడ్డి, రమేష్, సతీష్‌రెడ్డి, నరేందర్ పాల్గొన్నారు.

పచ్చని చెట్టు ప్రగతికి మెట్టు



రెడ్డికాలనీలో మొక్క నాటుతున్న అర్చకుడు కిరణ్, కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి

మిర్యాలగూడ టౌన్ : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని పచ్చని చెట్టు అనేది ప్రగతికి మెట్టులాంటిదని శ్రీకోదండ రామాలయం ప్రధాన అర్చకులు చెరుకుపల్లి కిరణ్, స్థానిక కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని 20వ వార్డు రెడ్డికాలనీలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తన ఇంటి సమీపంలో మొక్కను నాటుకోవడంతో పాటు దానిని పరిరక్షించుకోవాలఇసన బాధ్యత కూడా ఉందన్నారు, తన ఇంటి సమీపంలో మొక్కను నాటుకోవడంతో పాటు దానిని పరిరక్షించుకోవాలిస్సన బాధ్యత కూడా ఉందన్నారు. ప్రస్తుతం పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించేందుకు మొక్క ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎన్ని చెట్లు పెంచితే అంత మంచిగా ఉంటుందన్నారు. మొక్కను నాటే కార్యక్రమాలను ఒక ఉద్యమంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్ల వెంకట్‌రెడ్డి, మోబైల్ శ్రీనివాస్, రాజా, ప్రవీణ్, శివలతో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ కుటుంబానికి పరామర్శ

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మండలం జాలుబావితండా మాజీ సర్పంచ్ ధనావత్ హేమానాయక్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి రవీంద్ర నాయక్ గురువారం ఆ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం హేమానాయక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ధీరావత్ స్కైలాబ్‌నాయక్, ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు ప్రొఫెసర్ డాక్టర్ సూర్య, ధనుంజనాయక్, రవితేజ ఉన్నారు.

బీజేపీ నాయకుల అరెస్ట్ సరికాదు



వేములపల్లి : అరెస్టయిన బీజేపీ నాయకులు

వేములపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రశ్నించిన బీజేపీ నాయకులను ప్రభుత్వం అరెస్ట్ చేయడం సరికాదని బీజేపీ మండల అధ్యక్షుడు చిర్ర సాంబమూర్తి అన్నారు. గురువారం ఆ పార్టీ మండల నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సభ్యులు వెంకన్న, సత్యనారాయణ, దామోదర్‌రెడ్డి, భాగర్య రాజుయాదవ్ ఉన్నారు.

ప్రమాదాల నివారణకు బారికేడ్లు అందజేత



బారికేడ్లు అందజేస్తున్న మాజీ ఎంపీపీ రేఖశ్రీధర్‌రెడ్డి

కొండమల్లేపల్లి : స్థానిక మాజీ ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం పట్టణంలో ప్రమాదాల నివారణకు రూ.1,60,000 విలువ చేసే బారికేడ్లను ఎస్ఐ రామ్మూర్తి సమక్షంలో మాజీ ఎంపీపీ అందజేశారు. అనంతరం కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుమారు 100మంది విద్యార్థులకు రూ.5లక్షల విలువైన షూ, టై, బెల్ట్, బ్యాడ్జీలను అందజేవారు. అలాగే విద్యార్థులకు ఐస్‌క్రీంలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉట్కూరివేమన్‌రెడ్డి, నాయకులు పస్నూరి యుగేందర్‌రెడ్డి, యాదగిరి పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

త్రిపురారం : నిడమనూరు మండలంలోని ముకుందాపురం, నిడమనూరు గ్రామానికి చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులు గురువారం కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుంచం సతీష్, శేష రాజు, మెరుగు మదు, కుందూరు లక్ష్మా రెడ్డి, అనుముల శంకర్, పరమేష్, పగిళ్ల శివ, ఉన్నం శ్రీనివాస్, గుండు నరసింహ, గజ్జి మదు, బోర్ర శోభన్, పులి వెంకటేశ్, వెలిజాల యల్లయ్య, సలికంటి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్



మిర్యాలగూడ : హౌస్ అరెస్ట్ అయిన చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి



హాలియా : అరెస్టయిన బీఆర్ఎస్ నాయకులు

మిర్యాలగూడ : బీఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు ప్రజాభవన్ ముట్టడి సందర్భంగా పోలీసులు ముందస్తుగా రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిని గురువారం పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో అక్రమ అరెస్టులు సరికావన్నారు. వెంటనే రైతులకు ఇచ్చిన హామీల అమలు చేసి న్యాయం చేయాలన్నారు.

హాలియా : ప్రజా భవన్ ముట్టడి నేపథ్యంలో గురువారం తెల్లవారుజామున హాలియా పోలీసులు బీఆర్ఎస్ పార్టీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. ఆ తరువాత సాయంత్రం సొంత పూచీకత్తుపై పోలీసులు విడుదల చేశారు. అరెస్టు అయిన వారిలో ఉద్యమకారులు, బీఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ వర్ర వెంకట్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వడ్డె సతీష్‌రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు, యూత్ అధ్యక్షుడు సైదాచారి ఉన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : ప్రజాభవ్ ముట్టడికి బీఆర్ఎస్ నాయకులను వెళ్లకుండా గురువారం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిడిగం నాగయ్య మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో పోరాటాలను ఆపలేరన్నారు. అరెస్టు అయిన వారిలో మాజీ మండల ప్రధాన కార్యదర్శి వెంకట్ రెడ్డి, కోటిరెడ్డి, నర్సింగ్ వెంకటేశం, రవి ఉన్నారు.

డిండి : రైతులకు రుణమాఫీని పూర్తిస్థాయిలో అందించాలని డిమాండ్ చేస్తూ ప్రజాభవన్‌ను ముట్టడి నేపథ్యంలో గురువారం ఉదయమే ఆ పార్టీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో ఆ పార్టీ డిండి పట్టణ అధ్యక్షుడు శ్రీను, బీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు సురేష్, తిర్పతయ్య, రశీదు, బాషీదు, పీర్‌మహ్మద్, శ్రీను, జహంగీర్ ఉన్నారు.

త్రిపురారం : మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేస్తుందని నిడమనూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కామర్ల జానయ్య అన్నారు. రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పిలుపు మేరకు ప్రజాభవన్ ముట్టడికి వెళ్తున్న మండల బీఆర్ఎస్ నాయకులను గురువారం త్రిపురారం పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బీఆర్ఎస్ నాయకులు పోలీస్ స్టేషన్‌లో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో త్రిపురారం పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్ కార్యకర్తలు పాల్గొన్నారు.